RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ఉర్కొండ మండలంలో పర్యటించిన ఎంపీడీవో కృష్ణయ్య.



పద్మక్రాంతి, ఆగస్టు 18, (ఉర్కొండ):

ఉర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లి, మాదారం గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించారు. మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో వీధుల్లో పారిశుధ్యం నిర్వహణపై పంచాయతీ కార్యదర్శిని అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని కాలనీల్లో ఇండ్ల మధ్యలో వున్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగినందున పాములు ఇండ్లల్లోకి వస-త్తున్నాయని, భయాందోళనకు గురికావలసి వస్తున్నదని ప్రజలు ఎంపీడీఓ దృష్టికి తీసుకురావడం జరిగింది. కంపచెట్లను తొలగించుటకు సంబంధిత ప్లాట్ల యజమానులకు నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని కోరగా ఎలా పరిష్కరించాలో పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా చేపట్టి పూర్తి చేసుకొనుటకు లబ్ధిదారులకు సూచనలు చేశారు. అనంతరం మాదారం గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నందున ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశంలో ఆయన చర్చించారు. వారంలోపు ఎక్కువ ఇండ్లు బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేసుకొనుటకు సూచనలు చేశారు. సిర్సవాడ దుందుభి వాగు ప్రవాహం దగ్గరకు వెళ్లి ప్రజలు రాకపోకలు జరుగకుండా తీసుకుంటున్న తీరును అక్కడి కాన్స్టేబుల్ ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం క్రింద మాదారం రైతు పొలంలో మామిడి తోట పెంపకం కొరకు తీసిన గుంతలను పరిశీలించడం పరిశీలించారు. ఈ సందర్భనలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ నర్సింహా, ఏ.ఈ. తరుణ్, హౌజింగ్ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాలను అలవర్చుకోవాలి.

- ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్.





పద్మక్రాంతి, ఆగస్టు 18, కడ్తాల్ :

ప్రతి ఒక్కరూ భక్తి భావాలను అలవర్చుకోవాలని భక్తితోనే మోక్షం లభిస్తుందని ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్ అన్నారు. సోమవారం కడ్తల్ మండల పరిధిలోని రావిచెట్టు గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామంలో వర్షాలు బాగా పడి, పాడి పరిశ్రమ వ్యవసాయ అనుబంధ రంగాలు గ్రామ అభివృద్ధికి పోచమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా గ్రామంపై ఉండాలని, అమ్మవారికి బోనాలని సమర్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిచ్యనాయక్, హనుమాన్ నాయక్, బాల్రాజ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత ఎడ్మ కిష్టారెడ్డి ఐదవ వర్ధంతి.



పద్మక్రాంతి, ఆగస్టు 18, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా:

అమనగల్ పట్టణ కేంద్రంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా "పత్య నాయక్,మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షుడు పూసల భాస్కర్, యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ యాదయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, విటాయ్ పల్లి రమేష్, కుద్దుస్, మణిపాల్, మల్లేష్, రావుఫ్, వడ్డె జంగయ్య సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి నివాళులు అర్పించారు.

# జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు.

- ఎస్ఆర్ నగర్, అమీర్పేట్, సనత్ నగర్ లలో అధికారులు ఉన్నట్టా లేనట్టా?
- జీహెచ్ఎంసీ పరిధిలో చర్యలు శూన్యం.







అమీర్పేట్, ఆగస్టు 18, (పద్మక్రాంతి ప్రతినిధి):

అమీర్‌పేట్ సర్కిల్ 17 పరిధిలోని ఎస్ఆర్ నగర్‌లో అక్రమ నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు, కట్టడాల విస్తరణ కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థల కొరత, రహదారుల కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు, నీటి సరఫరా లోపాలు, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాల ప్రవేశానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాజాగా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు దాడులు చేసి కొన్ని అక్రమ నిర్మాణాలను. నోటీసులు ఇచ్చి సిజింగ్ చేశారు.

కానీ సంజీవరెడ్డి నగర్ లో సెల్లార్ బిల్డింగ్లు కడుతున్నారు. ఎస్సార్ నగర్ కమిటీ హాల్ పక్కన, ఎస్సార్ నగర్ వాటర్ వర్క్స్ పక్కన బల్కంపేట్ బికేగూడ పార్కు వద్ద ధరంకరం రోడ్డులో లింగయ్య నగర్, బల్కంపేట్, సనత్ నగర్, ఎస్ఆర్టి 1133, బాపునగర్ ఎస్ఆర్టి 179, ఇలా చెప్పుకుంటూ పోతే మరేన్నో ముఖ్యంగా ఎస్ఆర్ నగర్ అమీర్పేట్ సనత్ నగర్ లోని అనుమతి లేకుండా ఐదంతస్తుల నిర్మించిన బిల్డింగ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీ వాసుల ఆరోపణల ప్రకారం కొంతమంది అధికారులు లంచాలు తీసుకొని కొన్ని నిర్మాణాలను కనీసం ఆపకుండా వదిలేస్తున్నారని వాదిస్తున్నారు.





దీంతో అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత-త్తుతున్నాయి. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని

ప్రజల డిమాండ్ చేస్తున్నారు. లీగల్ అనుమతులు లేకుండా కొత్త భవనాలు పూర్తిగా ఆపివేయాలని కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ శాఖ పారదర్శకంగా పనిచేయాలని కోరుతున్నారు. ట్రాఫిక్, నీటి సరఫరా వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ అనుమతులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే పరిస్థితి మరింత క్లిష్టం అవుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

పద్మక్రాంతి,ఆగస్టు 18, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :

నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ, రెవెన్యూ, మున్సిపల్, ప్రజారోగ్య శాఖల అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల కట్టలు బలహీనపడి తెగిపోయే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, భారీ వర్షాల కారణంగా ఎక్కడా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జడ్చర్ల పట్టణంలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోకుండా మరో 20 ఏళ్ల వరకూ సరిపోయే ప్రణాళికలు రూపొందించాలని మున్సిపల్ అధికారులను కోరారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను తనకు తక్షణం తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.



ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులు నిండి అలుగులు పారుతున్నాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేర్చాలన్నారు.

# మహబూబ్ నగర్ విద్యార్థుల చిరకాల స్వప్నం.

## మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



పద్మక్రాంతి, ఆగస్టు 18, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా:

మహబూబ్ నగర్ విద్యార్థుల చిరకాల స్వప్నం సాకారం కాబోతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లోని బండమీదపల్లిలో రెడ్డి హాస్టల్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఐఐఐటి కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రిక ఐఐఐటి కళాశాల అని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పదవ తరగతి లో వచ్చిన మార్కులను బట్టి మెరిట్ ఆధారంగా 210 విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ఐఐఐటి కళాశాలలో ఈనెల 22న ఓరియంటేషన్ తరగతులను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,టీచింగ్ సిబ్బంది నిర్వహిస్తారని, అనంతరం నిరంతరం తరగతులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. ఇక్కడ ఇది తాత్కాలిక భవనమే అయినప్పటికీ హాస్టల్ యాజమాన్యం విద్యార్థులకు అన్నిరకాల సదుపాయాలను, అత్యుత్తమమైన వసతులను కల్పిస్తామని ఆయన తెలిపారు. దివిటిపల్లిలో 42 ఎకరాల్లో నిర్మించనున్న అధునాతన ఐఐఐటి కళాశాల



భవనానికి సీఎం రేవంత్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. రానున్న రెండు మూడు సంవత్సరాల్లో ఈ అధునాతన భవనం అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. అంతకుముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఐఐఐటి కళాశాల తరగతి గదులను,హాస్టల్ గదులను మరియు డైనింగ్ హాల్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, రెడ్డి సేవా సంఘం సభ్యులు సురేందర్ రెడ్డి, నాయకులు అచ్చుగట్ల అంజయ్య, గంగిరెడ్డి, లీడర్ రఘు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి.

## జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్.





పద్మక్రాంతి,ఆగస్టు 18, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా:

మహబూబ్ నగర్ జిల్లాలో వర్ష ప్రభావిత ప్రాంతాలను జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ సందర్శించారు. అప్పన్నపల్లి ఫ్లై ఓవర్ పై వర్షాల కారణంగా రోడ్డు మీద గుంతలు పడి ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నందున, ఎస్పీ స్వయంగా పరిశీలించారు. జాలీహిల్స్ టర్నింగ్ పాయింట్ వద్దే గుట్ట పైనుంచి వచ్చిన వర్షపు నీరు ఎక్కువగా రావడం వల్ల రోడ్డుకు అనుకొని వరద నీరు పారడంతో, రోడ్డు కోతకు గురైందన్నారు. అక్కడవున్న రోడ్డు కాంట్రాక్టర్ తో మాట్లాడి వర్షపు నీరు వచ్చే ప్రాంతాలలో తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయాలని సూచనలు జారీ చేశారు. బాలానగర్ ఫ్లైఓవర్ పనులను పరిశీలించి, వర్షాల కారణంగా సర్వీస్ రోడ్లపై ఇరువైపుల ఏర్పడిన గుంతలను పడి ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున, తక్షణమే మరమ్మత్తు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈపర్యటనలో డీస్పీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, మహబూబ్ నగర్ రూరల్ ఎస్.ఐ విజయ్ కుమార్, జడ్చర్ల టౌన్ ఎస్.ఐ మల్లేష్, బాలానగర్ ఎస్. ఐలెనిన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.